ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 23-07-2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. యునైటెడ్ కింగ్డమ్ లో పర్యటించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సాయంత్రం లండన్ చేరుకుంటారు.
2. మన గగనతలంలోకి పాకిస్తాన్ విమానాలపై విధించిన నిషేధాన్ని ఆగస్టు 23వ తేదీ వరకు పొడిగించారు.
3. ప్రపంచంలోనే అతి పెద్ద ధాన్యం నిల్వ సదుపాయాల ప్రాజెక్ట్ లో భాగంగా 11 రాష్ట్రాల్లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు గోడౌన్ల నిర్మాణం పూర్తి చేసినట్లు ప్రభుత్వం తెలియజేసింది.
4. దేశంలో అనేక చోట్ల ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.
5. భారత ఇంగ్లాండ్ మహిళా క్రికెట్ జట్ల మధ్య జరిగిన మూడు మ్యాచ్ ల సిరీస్ లో భారత్ చివరి మ్యాచ్ లో 13 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ ని ఓడించి సిరీస్ కైవసం చేసుకుంది.

---------------------

**PM- LONDON:** యునైటెడ్ కింగ్డమ్ లో పర్యటించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం లండన్ చేరుకుంటారు. యునైటెడ్ కింగ్డమ్ లో రెండు రోజుల పర్యటన సందర్భంగా ఆయన యునైటెడ్ కింగ్డమ్ ప్రధానమంత్రి కేర్ స్టార్మర్ తో చర్చలు జరిపి మూడవ రాజు చార్లెస్ ని కలుసుకుంటారు ఈ పర్యటన గురించి లండన్ లో విలేఖరులకు వివరిస్తూ లండన్ లో భారత హై కమీషనర్ విక్రం కుమార్ దొరైస్వామి ప్రధానమంత్రి భారత్, యూకే కి చెందిన వాణిజ్యవేత్తలతో కూడా సమావేశం అవుతారని యునైటెడ్ కింగ్డమ్ ను ప్రధానమంత్రి సందర్శించడం ఇది నాలుగవసారి అని చెప్పారు. స్వేచ్ఛా, వాణిజ్య ఒప్పందానికి సంబంధించి

రెండు దేశాల మధ్య ఒప్పందం పై సంతకాలు జరగవచ్చునని ఇది రెండు ఆర్థిక వ్యవస్థలకూ ఉపయోగకరంగా ఉంటుందనీ ఆయన చెప్పారు.

**S/B VIKRAM KUMAR DORAISWAMY**

రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించి మరింత బలోపేతం చేసే మార్గాల గురించి వారిద్దరు చర్చిస్తారని ఆయన చెప్పారు. భారత్, యూకే భాగస్వామ్యాన్ని 2021 సంవత్సరంలో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం హోదాకి పెంచారని వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన సృజనాత్మక ఆవిష్కారాలను ప్రధానంగా ద్వైపాక్షిక సహకారానికి ప్రాతిపదికలుగా మార్చారని దొరైస్వామి చెప్పారు.

**S/B VIKRAM KUMAR DORAISWAMY**

రేపు ప్రధానమంత్రి బ్రిటన్ రాజు చార్లెస్ తో సమావేశమై సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ, పర్యావరణం గురించి చర్చిస్తారు. యునైటెడ్ కింగ్డమ్ లో పర్యటన అనంతరం ప్రధానమంత్రి ఈనెల 25, 26 తేదీల్లో మాల్దీవ్స్ అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజు ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తారు. మాల్దీవుల 60వ స్వాతంత్ర దినోత్సవంలో ప్రధానమంత్రి గౌరవ అతిథిగా పాల్గొంటారు. ప్రధానమంత్రి మాల్దీవ్ సందర్శించడం ఇది మూడోసారి. భారత్ నైబర్హుడ్ ఫస్ట్ పాలసీ విజన్ మహాసాగర్ లో భాగంగా మాల్దీవులు కీలక భాగస్వామి అని విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ తెలియజేశారు.

**NSD**

---------------------------

**INDIA AIRSPACE-PAK**: మన గగనతలంలోకి పాకిస్తాన్ విమానాల ప్రవేశంపై విధించిన నిషేధాన్ని ఆగస్టు 23వ తేదీ వరకు పొడిగించారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహల్ ఈ విషయం తెలియజేశారు. పాకిస్తాన్ కి చెందిన విమానాలు భారత్ గగనతలంలోకి ప్రవేశించకుండా నోటీస్ టు ఎయిర్ మెన్ ని ఆగస్టు 23వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన తెలియచేశారు. వ్యూహాత్మక కారణాలతో ప్రస్తుతం ఉన్న భద్రత పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. అంతకుముందు తన గగన తలంలోకి భారత విమానాలు ప్రవేశించరాదంటూ పాకిస్తాన్

విధించిన నిషేధానికి స్పందనగా మన దేశం ఈ నిషేధాన్ని పొడిగించింది. పాకిస్తాన్ గగనతలంలో భారత విమానాలపై నిషేధాన్ని ఆగస్టు 24వ తేదీ వరకు పొడిగించారు భారత పాకిస్తాన్ సరిహద్దుల మధ్య ఈ రోజు నుంచి ఎల్లుండి వరకు రాజస్థాన్లో జరగవలసిన భారత వైమానిక దళ విన్యాసాలకు కూడా గగనతల నిషేధాన్ని ప్రకటించారు. బాడ్ మేరు నుంచి జోద్ పూర్ వరకు రాజస్థాన్లో భారీగా ఒక సైనిక విన్యాసాన్ని చేపట్టనున్నారు.

**NSD**

---------------------------

**LS- PACS**: 11 రాష్ట్రాల్లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు గోడౌన్ల నిర్మాణం పూర్తి చేసినట్లు ప్రభుత్వం తెలియజేసింది. ప్రపంచంలోనే అతిపద్ద ధాన్యం నిల్వ ప్రణాళికలో భాగంగా సహకార రంగంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎనిమిది గోదాములను నిర్మించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల స్థాయిలో గోడౌన్లు ప్రాసెసింగ్ యూనిట్లు చౌకధర దుకాణాలు ఏర్పాటు చేయాలని ఈ ప్రణాళికలో నిర్ణయించారు. లోక్సభలో లిఖితపూర్వక ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్ర హోమ్ సహకార శాఖల మంత్రి అమిత్ షా ఈ ప్రాజెక్టు కింద 500 ప్రాథమిక పరపతి సంఘాలను గుర్తించారని 2026 డిసెంబర్ నాటికి వీటికి గోదాముల నిర్మాణం పూర్తవుతుందని తెలియజేశారు. కొత్తగా బహుళార్థ ప్రాథమిక పరపతి సంఘాలను ఏర్పాటు చేస్తారని పాడి. మత్స్య సహకార సంఘాలను కూడా ఏర్పాటు చేసి రానున్న ఐదేళ్లలో దేశంలో అన్ని పంచాయతీలు గ్రామాల పరిధిలో ఈ సంఘాలను ఏర్పాటు చేస్తారని అమిత్ షా తెలియజేశారు. నాబార్డ్ రాష్ట్ర కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ఈ పైలట్ ప్రాజెక్ట్ సహకారం ఇస్తున్నాయని తెలియజేశారు.

**NSD**

---------------------------

**RS-NPA**: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్థూల, నిరర్థక ఆస్తుల సంఖ్య గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో గణనీయంగా తగ్గింది 2021-25 సంవత్సరాల మధ్య ఎన్పీఈల శాతం 9.1 శాతం నుంచి 2.5 8 శాతానికి తగినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభలో నిన్న

ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రభుత్వం భారత రిజర్వ్ బ్యాంక్ రాని బాకీలను వసూలు చేసేందుకు కీలకమైన సమగ్ర చర్యలు తీసుకుందని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకులో ప్రత్యేక నిరర్థక ఆస్తుల నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేశాయని అటువంటి ఖాతాలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు విడిగా బృందాలను ఏర్పాటు చేశారు. దీనివల్ల రికవరీలు మెరుగయాయని మరింత వేగంగా సాధ్యపడ్డాయని ఆయన తెలియజేశారు.

**NSD**

---------------------------

**NAVY-SEMINAR**: నౌకానిర్మాణం పై భారత నౌకాదళం ఈరోజు న్యూఢిల్లీలో ఒకరోజు సదస్సు నిర్వహించనుంది. నౌక నిర్మాణం ద్వారా జాతి నిర్మాణం అనే శీర్షిక జరిగే ఈ సదస్సులో ప్రభుత్వం భారత నౌకాదళం షిప్పియార్డులు పరిశ్రమ విద్యారంగానికి చెందిన కీలకమైన భాగస్వాములు పాల్గొంటారు. నౌక నిర్మాణానికి సంబంధించిన వివిధ విధానపరమైన అంశాలపై కూడా ఈ సదస్సులో చర్చిస్తారు. భవిష్యత్ అవసరాలకు అనుకూలమైన సాంకేతిక పరిజ్ఞానాలను, భౌగోళికంగా అమలవుతున్న పరిజ్ఞానాలను భారత షిప్ యార్డులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఈ సదస్సులో చర్చిస్తారు.

**NSD**

---------------------------

**SICKLE CELL**: జాతీయ సికిల్ సెల్ మిషన్ కింద సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ కోసం ఇంతవరకు 6 కోట్ల మంది వ్యక్తులను పరీక్షించారు. ఈ స్క్రీనింగ్ జరిపిన వారిలో 2 లక్షల పదిహేను వేల మందికి వ్యాధి ఉన్నట్లు నిర్ధారణగా జరిగింది. 16 లక్షల మంది క్యారియర్లను గుర్తించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ విషయం తెలియజేస్తూ మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, తెలంగాణ, కర్ణాటక, ఉత్తరఖండ్లో అధిక శాతం స్క్రీనింగ్ జరిగిందని తెలియజేసింది. అత్యధికంగా ఒడిశా చతిస్గడ్ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాష్ట్రాలు సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు నిర్ధారించారు జాతీయ sickle సెల్ రక్తహీనత నిర్మూలన మిషను 2023 సంవత్సరంలో ప్రధానమంత్రి ప్రారంభించారు.

**NSD**

----------------------------

**BHARATIYA MAZDOOR SANGH-70 YEARS**: మనదేశంలో అతిపెద్ద కేంద్ర కార్మిక సంఘాల్లో ఒకటైన భారతీయ మజ్దూర్ సంఘ్ ఈరోజు తన 70వ వార్షికోత్సవం జరుపుకొనుంది. ఆకాశవాణికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇస్తూ భారతీయ మద్దూర్ సంఘ అధ్యక్షుడు హిరణ్మయ్ పాండ్యా 70 సంవత్సరాల చరిత్రలో సంస్థ కార్మిక హక్కుల పరిధిని దాటి మరింత స్థూలమైన సామాజిక సమస్యల గురించి ఆలోచిస్తుందని చెప్పారు. ప్రస్తుతం 6,500 కు పైగా ట్రేడ్ యూనియన్లు భారతీయ మస్దూర్ సంఘులో పేర్ల నమోదు చేసుకున్నాయని ఆయన తెలియజేశారు. దేశంలో మహిళా కార్మికులు యువజన కార్మికులకు ప్రత్యేకంగా సంస్థ మద్దతు ఇస్తుందని ఆయన చెప్పారు.

**NSD**

----------------------------

**IMD**: జమ్మూ కాశ్మీర్, లద్దాక్, గిల్గిట, బల్టిస్తాన్, ముసఫర్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిది. అస్సాం, మేఘాలయ, చత్తీస్గడ్, గోవా, మధ్య మహారాష్ట్ర, తెలంగాణలో కూడా భారీ నుచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మాహే, కొంకణ్, గోవా మొదలైన చోట్ల ఈదురుగాలుల వీస్తాయని కూడా హెచ్చరించింది.

**NSD**

----------------------------

**REV. WOMEN CRICKET**: భారత్, ఇంగ్లాండ్ మహిళా క్రికెట్ జట్ల మధ్య జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్ లో భారత్ చివరి మ్యాచ్లో 13 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ ని ఓడించి సిరీస్ కైవసం చేసుకుంది మంచెస్టర్ లీ స్ట్రీట్ లో జరిగిన మూడవ మ్యాచ్లో ముందు బ్యాటింగ్ చేసిన భారత మహిళా జట్టు 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ జట్టు బదులుగా 49.5 ఓవర్లలో 305 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత జట్టులో కెప్టెన్ హర్మన్ ప్రీత్ 84 బంతుల్లో 102 పరుగులు చేయడం విశేషం.

**NSD**

-------------

**SJ:ABHISHEK MP-II**
**23.07.2025**
**PM- LONDON**

Prime Minister Narendra Modi is reaching the United Kingdom on an official visit, today evening, to further strengthen the India-UK bilateral relations. Invited by his Britain counterpart, Mr Keir Starmer, both would also be likely to exchange views on issues of regional and global relevance. Speaking to Akashvani Correspondent in London, India's High Commissioner to the UK, Mr. Vikram Kumar Doraiswami, said that the upcoming visit will be beneficial for both countries. He added that a future agreement on free trade may also be signed and that would have a positive impact on both economies. More from our Correspondent from London:

**V/C- RAJESH BALI**

Calling it an ambitious document, Mr Doraiswami said that the Free Trade Agreement would build a new partnership more focussed on futuristic stuff.

**HIGH COMMISSIONER BYTE: 1 (FROM 16 SECONDS TO TILL THE END)**

He said Prime Minister Modi is so much committed to the relationship between both the countries and wants to take it forward.

**HIGH COMMISSIONER BYTE: 2**

On meeting with King Charles, Mr. Doraiswami said that Mr. Modi and the King has lot many things in common including holistic health and environment and will be meeting on July 24th.

**HIGH COMMISSIONER BYTE: 3 (FROM 0.47 SECONDS TO 1.24 MINUTES)**

The signing of the FTA would not only strengthen bilateral economic ties but may also serve as a major factor for India to have more such agreements with other developed countries in future.

**RAJESH BALI/LONDON/ MAIL 0420 HRS**

**SJ MP-I**
**23.07.2025**

**SICKLE CELL**

A total of six crore individuals has been screened for Sickle Cell Disease under the National Sickle Cell Mission. Among those screened, two lakh 15 thousand individuals diagnosed with the disease and over 16 lakh carriers have been identified.

According to the Ministry of Health and Family Welfare, states including Madhya Pradesh, Gujarat, Rajasthan, Telangana, Karnataka, and Uttarakhand have demonstrated significant progress by achieving a high percentage of screening relative to their targets. The highest incidence of diagnosed cases has been reported in the states of Odisha, Chhattisgarh, Madhya Pradesh, Maharashtra, and Gujarat. The National Sickle Cell Anemia Elimination Mission was inaugurated in 2023 by the Prime Minister. The mission aims to eliminate sickle cell anemia from the country by 2047 with the universal screening of seven crore individuals aged 0 to 40 years in affected tribal areas.

**<><><>/CB/Bhupendra/0522/HRS**

**SJA NP-II 22.07.2025**

**REV. WOMEN CRICKET**

In a thrilling conclusion to the three-match Women's One Day International Cricket series, India defeated England by 13 runs in the final game at Chester-le-Street, sealing the series 2-1.

Batting first after winning the toss, the Indian team posted an imposing total of 318 for 5 in their allotted 50 overs. The solid batting display set a challenging target of 319 runs for the hosts. England women scored 305 in 49.5 overs.

In response, England fought hard but ultimately fell short, finishing 13 runs behind India's total.

India's Captain Harmanpreet hits brilliant 102 off 84 balls. Kranti Goud finishes with six wickets. Harmanpreet has been declared as the player of the match and series of the match for her **outstanding** performance.

**SJA/MAYUR/NET/0123 HRS**

**SJ MP-I**

**23.07.2025**

**NAVY-SEMINAR**

Indian Navy will host a one-day Shipbuilding Seminar in New Delhi today. The seminar on Nation Building through Shipbuilding will bring together key stakeholders from the Government, Indian Navy, shipyards, industry, classification societies, and academia. The event will facilitate cohesive and progress-oriented discussions on various policy aspects related to shipbuilding. During the event, participants will also explore futuristic technologies being implemented globally and address the challenges faced by Indian shipyards and industry in delivering ships that meet global standards.

**<><>/CB/PALLAVI/0520 HRS**

**GAURAV EPP**

**22.07.2025**

**LS- PACS**

The government has said that construction of godowns has been completed in 11 Primary Agricultural Credit Societies, PACS in eleven States under World's Largest Grain Storage Plan in Cooperative Sector which has been rolled out as a Pilot Project. The Plan entails creation of various agri infrastructure at PACS level, including godowns, custom hiring centers, processing units and Fair Price Shops among others through convergence of various existing schemes. In a written reply to a question in the Lok Sabha, Union Home Minister and Minister of Cooperation Amit Shah has said that more than 500 PACS have been identified for construction of godown under the project and efforts are being made to complete the construction by December 2026. He informed that the Government has also approved the plan to establish new multipurpose PACS, dairy and fisheries cooperatives, aiming to cover all panchayats and villages in the country over a period of five years. Mr Shah said that this initiative is supported by The National Bank for Agriculture and Rural Development, State and Union Territory Governments among others. Union Minister of Cooperation also informed that in order to strengthen PACS, project for Computerization of functional PACS with a total financial outlay of over 2 thousand 925 crore rupees has been approved by the Government.

**<><> Parliament Team/1915 HRS**

**SJ:: MP I**

**23.07.2025**

**INDIA AIRSPACE-PAK**

India has extended the ban on Pakistani aircraft from entering the domestic airspace till August 23. This was informed by the Union Minister of State for Civil Aviation Murlidhar Mohol saying, Notice to Airmen (NOTAM) restricting Pakistani aircraft from entering Indian airspace has been officially extended until 23rd August 2025. He said this extension reflects continued strategic considerations and is in line with prevailing security protocols. This action followed Pakistan's earlier decision to bar Indian flights from its airspace. Pakistan has extended the closure of its airspace for flights operated by Indian airlines by another month, till August 24. Meanwhile, NOTAM has also been issued for a large-scale Indian Air Force (IAF) exercise scheduled in Rajasthan along the India-Pakistan border for July 23-25. The Indian Air Force is set to carry out a major military exercise in Rajasthan, covering areas from Barmer to Jodhpur.The region witnessed Pakistani drone and missile intrusions during Operation Sindoor, where Pakistan launched several drone attacks targeting Rajasthan’s Barmer, Jaisalmer, Bikaner, and Sri Ganganagar districts.

**<><> BIMAL/IANS/ 0458 HRS**

**GAURAV** **EP I**
**22.7.25**

**IMD**

India Meteorological Department (IMD) has issued an orange alert for heavy to very heavy rainfall accompanied by lightning and gusty winds over Jammu and Kashmir, Ladakh, Gilgit, Baltista and Muzaffarabad tomorrow. The IMD said that heavy to very heavy rainfall is also very likely over Assam, Meghalaya, Chhattisgarh, Konkan, Goa, Madhya Maharashtra and Telangana tomorrow. Strong Surface winds are expected at isolated places over Andaman and Nicobar Islands, Andhra Pradesh, Karnataka, Kerala, Mahe, Konkan, Goa, Lakshadweep, Tamil Nadu Puducherry and Karaikal. Meanwhile, the weather department said that Delhi-NCR is likely to experience light to moderate rain accompanied by thunderstorms and lightning.

**<><>Pallavi/2030 HRS**

**PARAS EP-I 22.07.2025**
**RS-NPA**

Gross non-performing assets of public sector banks have witnessed significant decline in the last five financial years. The NPAs have reduced from 9.11 percent to 2.58 percent between the period of 2021 to 2025. This was stated by Minister of State of Finance Pankaj Chaudhary in a written reply to a question in Rajya Sabha today. He said, comprehensive measures have been taken by the Government and the Reserve Bank of India to recover and reduce NPAs. The Minister informed that Public Sector Banks have set-up specialized stressed assets management verticals and branches for effective monitoring and focused follow-up of NPA accounts. He added that these steps facilitated quicker and improved recoveries. Deployment of Business correspondents and adoption of the feet-on-street model have also boosted the recovery trajectory of NPAs in banks.

**<><><> Bhupendra/1834**

**GAURAV EP-I**
**22.07.2025**
**BHARATIYA MAZDOOR SANGH-70 YEARS**

Bharatiya Mazdoor Sangh, one of the largest central trade unions of the country, is set to mark 70 years of its foundation tomorrow. Speaking exclusively with Akashvani News, President of Bharatiya Mazdoor Sangh Hiranmay Pandya said that in its 70 years, the organization had expanded its scope beyond labour rights to address broader social concerns. He said that over 6 thousand 500 trade unions are registered with this organization presently. Mr Panday added that the organization is actively supporting women as well as youth workers of the country.

**Byte-Hiranmay Pandya (In mail)**

Bharatiya Mazdoor Sangh President highlighted that in this emerging era of technology, the organization is emphasizing on human-centric growth focusing on providing jobs to the workers and opening industrial units. He added that the objective of the organization is to focus on national interest and welfare of workers.

**Byte-Hiranmay Pandya (In mail)**

Replying to a question on empowerment of women, BMS President Mr Pandya said that adequate representation of women has been ensured at the top level post in the organization.

**Byte-Hiranmay Pandya (In mail)**

On the welfare of gig workers, Mr Pandya said that BMS has raised the concerns of gig workers and their welfare issues with the government as well as at international level. He also underlined that BMS represented India at the BRICS 2024 Labour Union's Convention and also chaired the Labour-20 group recently.

**Byte-Hiranmay Pandya (In mail)**

**<><>PALLAVI/1837 HRS**